



PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 278, పేజీలు - 08

గురువారం, మార్చి 26, 2026 వెల: 5 రూ/.






హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD


## ఫార్ములా ఈ రేసు కేసుతో కేటీఆర్‌ను

# పక్కాగా ఇరికించారా.?

**- అరెస్టులు లేకుండా నేరుగా చార్జ్‌షీటు వెనుక రేవంత్ వ్యూహం.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా వినిపిస్తున్న ఫార్ములా-ఈ రేస్ వ్యవహారం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1 గా చేరుస్తూ ఏసీబీ దాఖలు చేసిన ఛార్జిషీట్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపులకు కారణం అవుతోంది. అరెస్టుల వంటి హడావుడి లేకుండానే, పక్కాగా సాక్ష్యాధారాలతో కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్టపరమైన చిక్కుల్లో పడేసిందనే విశ్లేషణలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

### పక్కాగా సాక్ష్యాధారాల సేకరణ

సాధారణంగా అవినీతి కేసుల్లో రాజకీయ నేతలపై ఆరోపణలు వస్తే వెంటనే అరెస్టులు చేసి హడావుడి చేయడం చూస్తుంటాం. కానీ, ఫార్ములా-ఈ కేసులో రేవంత్ ప్రభుత్వం భిన్నమైన వ్యూహాన్ని అనుసరించింది. సుమారు 55 కోట్ల రూపాయల నిధులు హెచ్‌ఎండీఏ ఖాతా నుండి విదేశీ సంస్థ అయిన ఎఫ్.ఈ.ఓ కు ఎలా మళ్లాయనే అంశంపై బ్యాంకింగ్ లావాదేవీల రికార్డులను పక్కాగా సేకరించింది. ఏ ఒత్తిడి వల్ల, ఏ నిబంధనలను ఉల్లంఘించి ఈ నిధులు విడుదలయ్యాయో అధికారుల స్టేట్‌మెంట్ల ద్వారా నిర్ధారించింది.

### విధానపరమైన లోపమే అసలు సమస్య

కేటీఆర్ ఈ కేసును లొట్టపీసు కేసు అని కొట్టిపారేస్తున్నప్పటికీ, సాంకేతికంగా ఆయన ఇక్కడ ఇరుక్కుపోయినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వ నిధులను విదేశాలకు పంపాలంటే క్యాబినెట్ ఆమోదం, ఆర్థిక శాఖ అనుమతి , సెంట్రల్

2లో..

## ఇరాన్‌పై 15,000 బాంబులు వేశాం

**- 3 వేల లక్ష్యాలపై దాడులు చేసామన్న ఇజ్రాయెల్**



**జెరూసలేం (ప్రశ్న న్యూస్)** యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇరాన్‌పై 15,000 బాంబులు వేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ మేరకు మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ, గత ఏడాది జూన్ నెలతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ బాంబులు వేశామని తెలిపారు.

2లో..

## ఇంధన భద్రతపై అఖిలపక్ష సమావేశం

**- పటిష్టంగా ఉందని కేంద్రం స్పష్టం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇరాన్ వార్ నేపథ్యంలో భారత్ లో ఇంధనం, చమురు కొరత పెరుగుతున్నాయి. పైకి ప్రభుత్వం ఎలాంటి కొరతలూ లేవని రోజూ చెప్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉంటున్నాయి. దీంతో వాస్తవ పరిస్థితిపై సోషల్ మీడియాలో సెటైర్లు సైతం వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసిన కేంద్రం దాదాపు గంటా 45 నిమిషాల పాటు వివరణ ఇచ్చింది. దేశంలో గ్యాస్, చమురు నిల్వల పరిస్థితిపై ఇందులో క్లారిటీ ఇచ్చింది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన భద్రతపై అఖిలపక్ష సమావేశంలో కేంద్రం స్పష్టత ఇచ్చింది. భారతదేశ ఇంధన భద్రత

2లో..

## ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు

**- హెటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ

2లో..

## 40 ఏళ్ల కాంగ్రెస్ ప్రయాణానికి

# ముగింపు

**- కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా**

- కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా
- గత 20 నెలలుగా పార్టీలో తీవ్రమైన మానసిక క్షోభకు గురయ్యానన్న జీవన్ రెడ్డి
- రాహుల్ విధానాలకు విరుద్ధంగా ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని మండిపాటు
- తమను ఇబ్బంది పెట్టిన వారికి పెద్దపీట వేస్తున్నారని విమర్శ
- ఇకపై తన పోరాటం రేవంత్ విధానాలపైనే అని వెల్లడి




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీతో ప్రయాణానికి ముగింపు పలికారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను విడుదల చేశారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు, అధిష్టానం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర మనస్తాపానికి గురైన జీవన్ రెడ్డి మార్చి 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. రాజీనామా ప్రకటన వెలువడగానే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దగ్గర నుంచి ఏఐసీసీ దూతల వరకు వెళ్లి బుజ్జగించినప్పటికీ ఫలించలేదు. చివరకు మార్చి 25న మాజీమంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటటించారు. ఈ సందర్భగా రాజీనామా లేఖను అధిష్టానానికి పంపించారు. నాలుగు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ తనకు పలు అవకాశాలు కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

2లో..

## పర్యాటకులు మరింత పెరిగేలా ప్రణాళికలు

**- పర్యాటక శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

- కారావాన్ పార్కులు, టెంట్ సిటీల ఏర్పాటుకు చర్యలు
- పర్యాటక ప్రోత్సాహకానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ
- గోదావరి పుష్కరాల నాటికి 1000 టెంట్ సిటీలు



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

2లో..

## 'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు

**- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని

2లో..

## చంద్రబాబుకు భయపడే రోజులు పోయాయ్

**- ప్రతిరోజూ సినిమా చూపిస్తామన్న జగన్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. అద్దంకి నియోజకవర్గం నేతలతో బుధవారం సమావేశమైన జగన్ ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే పాదయాత్ర అంశాన్ని వైఎస్ జగన్ మరోసారి ప్రస్తావించారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభిస్తానని జగన్ స్పష్టం చేశారు. కూటమి పాలనలో ఇప్పటికే రెండేళ్లు పూర్తి అయ్యాయన్న జగన్ చంద్రబాబుకు మిగిలింది మరో మూడేళ్లు మాత్రమేనని అన్నారు. ఏడాదిన్నర తర్వాత తాను పాదయాత్ర చేపడతానని

2లో..

## శ్రీరామనవమికి కవిత కొత్త పార్టీ

**- తెలంగాణ ప్రజాజాగృతి ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ అవతరించనుంది. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి పేరుతో కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొత్త పార్టీని పెట్టనున్నట్లు ఇప్పటికే స్వయంగా ప్రకటించిన కల్వకుంట్ల కవిత.. దానికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రకటించారు. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ వచ్చిన తర్వాత కూడా పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి తమ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ నమోదు కోసం అప్లై చేసుకున్న కవిత ఈ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.
ఈ క్రమంలోనే త్వరలోనే పార్టీ ప్రకటన ఉంటుందని కవిత, ఆమె సన్నిహిత వర్గాలు చెబుతూనే ఉన్నారు.

2లో..

## మళ్లీ మొదటికొచ్చిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారం

**- ఏడుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి రావడం లేదు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన నిర్ణయాన్ని ఇటీవలె వెలువరించారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు

2లో..

## ఇప్ప సారా తెచ్చిన చిచ్చు

- ఇప్పపువ్వుకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దన్న బీజేపీ ఎమ్మెల్యే
- బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభలో గందరగోళం
- ఆ పేరు తీసుకురావడాన్ని తప్పుబట్టిన మంత్రులు
- తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇప్ప సారా , దాని ప్రయోజనాల గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ ఇప్ప సారాపై

2లో..

## పాకిస్థాన్ మాదిరి భారతదేశం 'దళారీగా వ్యవహరించదు'

**- అఖిలపక్ష సమావేశంలో జైశంకర్ కీలక వ్యాఖ్య**

2లో..



## ఆ పేరుతో ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారు

**- దేశభక్తి, జాతీయవాదం మీలో మచ్చుకైనా కనిపిస్తోందా అని ప్రశ్న**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రాంతీయ అసమానతల పేరుతో ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాంతీయ అసమానతల పేరుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారా అని మండిపడ్డారు.

2లో..

# ముగిసిన నిరీక్షణ ఇందిరమ్మ ఇళ్లతో సాకారమైన సొంతింటి కల

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )రెండు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది.. ఓ నిరుపేద దంపతుల సొంతింటి కల సాకారమైంది. మేడ్చల్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివసిస్తున్న మెట్ట కుమారి -- చక్రధర్ దంపతులు బుధవారం తమ నూతన గృహంలో అత్యంత వైభవంగా గృహప్రవేశం చేశారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులుగా ఎంపికైన ఈ దంపతులు, నేడు స్వగృహ యోగం పొందడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా మేడ్చల్‌లోనే అద్దె ఇళ్లలో నివసిస్తూ వచ్చిన కుమారి-చక్రధర్ దంపతులకు సొంత ఇల్లు అనేది తీరని కోరికగా మిగిలిపోయింది. అయితే ప్రభుత్వ సహకారంతో నిర్మించుకున్న ఈ ఇందిరమ్మ ఇల్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "సొంత ఇల్లు అనేది మా జీవితకాల స్వప్నం. ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల నెరవేరుతోంది" అని ఆనందం వ్యక్తం చేశారు.నూతన గృహంలో అడుగుపెట్టిన దంపతులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేయాలని, మేడ్చల్ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి శైలజ హరినాథ్,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివ శంకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిర్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు లవంగ శ్రీకాంత్, దండు శ్రీకాంత్, కాలనీవాసులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# మండల పరిషత్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ జైపాల్ గౌడ్

**గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వివిధ సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు కృషి**

**ఈసారి ఎంపీటీసీ ఎన్నికల్లో నిలబడాలని నిర్ణయం**

**భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానంటున్న యువత, శ్రేయోభిలాషులు**



బెజ్జాల ( ప్రశ్న న్యూస్ ) మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం బెజ్జాల గ్రామానికి చెందిన యువనాయకుడు జైపాల్ గౌడ్ రానున్న మండల పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే బెజ్జాల మద్దులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పని చేసిన తాజా మాజీ సర్పంచ్ జైపాల్ గౌడ్, ఈసారి ఎంపీటీసీ సభ్యుడిగా ఎన్నికల బరిలో నిలవనున్నారు. ఈ నిర్ణయాన్ని జైపూర్ మండల పరిధిలోని బెజ్జాల, షెట్ పల్లి, నర్సింగపురం, మద్దులపల్లి, కుందారం తదితర గ్రామాల యువత, మహిళలు బలపరుస్తున్నారు. త్వరలోనే రానున్న ఎంపీటీసీ , జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఆయా గ్రామాల ప్రజలు, యూత్ ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.

# పులివెందుల అరటి రైతులతో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ముఖాముఖి



**కడప** పులివెందుల నియోజక వర్గం, సింహాద్రి పురం మండలం, కస్నూరు గ్రామాల్లో అరటి రైతులతో ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్ ముఖముఖి బుధవారం సమావేశం అయ్యారు. ఈ మధ్య తుఫాను ప్రభావంతో పాటు, యుద్ధం వలన రైతులు పడుతున్న ఇబ్బందులు పిసిసి చీఫ్ వైయస్ షర్మిల తెలుసు కున్నారు . ఈ సందర్భంగా ఆమె మీడియాతో ముచ్చటిస్తూ అరటి రైతులది అరణ్య రోదన, న్నటి వరకు ధర టన్నుకు 26 వేలు పలికిందని , - వ్యాపారుల సిండికేట్ నడుస్తుందన్నారు. - ఎన్నో ఏళ్లుగా రైతులు నష్టపోతున్నారన్నారు. - అరటి రైతులకు కోల్డ్ స్టోరేజీలు లేవు. ఎప్పటి నుంచో అడుగుతున్నా పట్టింపు లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ నియోజక వర్గంలో రైతుల దుస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. టన్ను ధర 4 వేలు పలకడం గగనం అయ్యిందన్నారు. అరటి రైతులకు మొక్కలు సైతం మోసం జరుగుతుందన్నారు. - జనరిక్ మొక్కలు ఇచ్చేలా చర్యలు ఉండాలన్నారు.- అరటి పంటకు ఎకరాకు 2 నుంచి 3 లక్షల పెట్టుబడి అవుతుందన్నారు.అరటి రైతులకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఎకరాకు 30 క్వింటాలు పంట దిగుబడి వస్తే , 4 వేలు ధర పెడితే ఎం లాభం పంట నష్టపోతే కనీసం భీమా లేదన్నారు.- భీమా ఇస్తామని మోసమే చేశారన్నారు.గతంలో ఇవ్వాల్సిన భీమా 170 కోట్లు ఇవ్వలేదట- ప్రభుత్వాలకు ఆదుకోవాలని సోయి కూడా లేదన్నారు .- ధరల స్థిరీకరణ నిధులు అంటూ మోసమే నన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 3 వేల కోట్ల ధరల స్థిరీకరణ అని మోసం చేశాడు అన్నారు.- ఇపుడు కూటమి ప్రభుత్వం 5 వందల కోట్లు అని పెట్టి ఒక్క రూపాయి ఇవ్వలేదు - ఇప్పుడు అరటి రైతులకు జరుగుతున్న నష్టం దృష్ట్యా ధరల స్థిరీకరణ నుంచి చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.- దళారులు సిండికేట్ అయ్యి రైతులను మోసం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. - దళారుల మాయాజాలాన్ని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మినార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అరటి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో భక్తి భావం పెరగాలి

**రాయచోటి,** ప్రజల్లో భక్తి భావం పెరగాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం అన్నమయ్య జిల్లాలోని పీలేరు నియోజకవర్గంలోని కలకడ మండలంలోని కామాక్షి సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కామాక్షి సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలి ఆకాంక్షించారు.కలకడ మండలం బాలయగారిపల్లె జరికోన వద్ద నూతనంగా నిర్మించిన కామాక్షి సిద్దేశ్వర స్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవం లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నార. బాలయగారిపల్లె గ్రామంలో జరికోన లో నూతనంగా నిర్మింపచేసిన శ్రీ కామక్షమ్మ మరియు సిద్దేశ్వర స్వామి విగ్రాజ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం జరిగిన పూజా కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి కార్యక్రమ నిర్వాహకులు, ధర్మకర్త తిప్పారెడ్డి, కమలాకర్ రెడ్డి లు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కామాక్షమ్మ , సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని అద్భుత శిల్ప కళా నైపుణ్యంతో నిర్మింప చేయడం అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. కామాక్షమ్మ, సిద్దేశ్వర స్వామి వార్ల ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఆవుల విష్ణు వర్ధన్ రెడ్డి,అఖిల భారత పంచాయతీ పరిషత్ కార్యదర్శి చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ గుండా సురేంద్ర, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, చిన్నమండెం బాబు రెడ్డి, రామాపురం వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి ,వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,సహదేవ, గుట్టపల్లె నరసింహా రెడ్డి,తిక్కం ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా రంగనాథ్ సుడిగాలి పర్యటన

**ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ఆరా,**


**బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**



పటాన్‌చెరు ( ప్రశ్న న్యూస్ ) బుధవారం పటాన్ చెరు నియోజకవర్గంలోని పాటి ఘనాపూర్,అమీన్ పూర్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. వాస్తవాలను పరిశీలించి, బాధితులకు భరోసా కల్పిస్తూనే అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముందుగా ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటిఘనాపూర్ 'ఆనందనగర్' లేఅవుట్‌లో జరిగిన భూ అక్రమాలను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. 1980లోనే 1109 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఅవుట్ హద్దులను చెరిపేసి, అక్రమార్కులు ఆ భూమిని వ్యవసాయ భూమిగా చిత్రీకరించి ధరణి ద్వారా కొత్త పాస్ బుక్కులు సృష్టించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బాధితులు తమ ప్లాట్లు ఆక్రమణకు గురైన తీరును వివరించగా.. లేఅవుట్ ప్రకారం పార్కులు, రహదారులను వెంటనే గుర్తించి ఆక్రమణలు తొలగించాలని రంగనాథ్ జీహెచ్ఎంసీ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు.అనంతరం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ 'ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ' ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు ఆ లేఅవుట్‌ను కమిషనర్ తనిఖీ చేశారు.1982లో నారాయణరావు వేసిన ఈ లేఔట్ లో పలు సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులు ప్లాట్లు కొనగా ప్రస్తుతం ఆ ప్లాట్లన్నీ అన్యాక్రాంతం అవుతున్నాయని కమిషనర్ కు నివేదించారు.180 ఎకరాల్లో దాదాపు 1650 ప్లాట్లతో పాటు లే ఔట్ లో పార్కులు, రహదారుల అన్యాక్రాంతం పై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.సర్వే నంబర్ 996,997 లలో దశాబ్దాల క్రితం ఉద్యోగులు కొనుక్కున్న ప్లాట్లను ఆక్రమించి, 100 గజాల చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ నారాయణరావు లేఔట్ భూములను క్షుణ్ణంగా పరిశీలించారు. లేఔట్ కు అనుకుని ఉన్న ప్రభుత్వ సర్వే నెంబర్లు 1000,1056, 993,994 లలో ప్రభుత్వ భూమి చుట్టూ వెంటనే ఫెన్సింగ్ వేయాలని అధికారులకు సూచించారు. 1056 లో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న భవనాన్ని వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. సర్వేనెంబర్ 993 లో ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న సామాన్యులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఆక్రమణదారులపైనే చర్యలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఇకనుంచి కబ్జా జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానికులు తీసుకోవాలని కోరారు.ఆ తర్వాత బీరంగూడలోని శంభుని కుంట అవుట్‌లెట్లను పరిశీలించిన సమయంలో, వరద కాలువను మూసివేసి నిర్మాణాలు జరుపుతున్నట్లు గుర్తించారు. దీనివల్ల వర్షం వస్తే కాలనీలు మునిగిపోతున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. దీంతో వెంటనే సదరు నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని, వరద కాలువలను పునరుద్ధరించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిషనర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మొత్తం మీద హైడ్రా కమీషనర్ రంగనాథ్ సుడిగాలి పర్యటనతో అక్రమార్కుల గుండెల్లో వణుకు మొదలైందని చెప్పవచ్చు. రంగనాథ్ ఆదేశాలను స్థానిక అధికార యంత్రాంగం ఏ మేరకు పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

# కాగితాలపై పథకాలు... లబ్ధిదారులకు అందని ద్రాక్ష

**శ్రీధర్ యలాల ఫౌండర్ & చైర్మన్, అంబేద్కర్ ప్రగతి ఫౌండేషన్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎస్సీ వర్గాల అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ప్రతి ఏడాది కొత్త పథకాలు, రుణాలు ప్రకటిస్తూ భారీ ప్రచారం చేస్తోంది. అధికారిక ప్రకటనలు, గణాంకాలు చూస్తే సంక్షేమం ఊపందుకుంటున్నట్లే కనిపిస్తోంది. కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఈ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరకుండానే కాగితాలకే పరిమితమవుతూ, ప్రచార సాధనాలుగా మారిపోతున్నాయి. ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా "ప్రకటనలు చేశాం" అనే స్థాయిలోనే ఆగిపోతున్నదనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

### అవగాహనలో లోటు కాదు... బాధ్యతలో లోపం

ఎస్సీల సంక్షేమానికి బాధ్యత వహించే శాఖలు, కార్పొరేషన్లు గ్రామ స్థాయిలో కనీస అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. పథకాలు ఉన్నాయని అధికారిక వెబ్‌సైట్లు, నోటిఫికేషన్లు చెబుతున్నా, అవి నిజంగా లబ్ధిదారుల దరి చేరడం లేదు. ఇది కేవలం పరిపాలనా లోపం కాదు, బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. ప్రభుత్వం ప్రకటించడం మాత్రమే కాదు, అందించడం కూడా తన బాధ్యత అని గుర్తించాల్సిన అవసరం ఉంది.

### గడువు పేరుతో గేట్లు మూసే విధానం

ఇటీవల ఎస్సీ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రకటించిన ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 ఈ లోపాలను స్పష్టంగా బయటపెట్టింది. మార్చి 12, 2026న నోటిఫికేషన్ విడుదల చేసి, మార్చి 17 నుండి మార్చి 24 వరకు మాత్రమే దరఖాస్తుల గడువు ఇవ్వడం అనేది వాస్తవ పరిస్థితులను పూర్తిగా విస్మరించిన నిర్ణయం.ఈవీ, రెండు, మూడు చక్రాల వాహనాలు, సోలార్ పంప్ సెట్లు, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ వంటి కీలక అవకాశాలు ఉన్నప్పటికీ, కేవలం ఒక వారం గడువు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం స్వయంగా అర్హులైన వారిని బయటకు నెట్టేస్తోంది.ఇది కేవలం వైఫల్యమా.? లేక ఉద్దేశపూర్వకంగా అవకాశాలను పరిమితం చేసే విధానమా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి.

### వాస్తవాలు వర్సెస్ విధానాలు

ఒక ఎస్సీ అభ్యర్థి ఇన్కమ్ సర్టిఫికేట్ లేదా ఇతర ధృవపత్రాలను పొందడానికి కనీసం 10 నుండి 15 రోజులు పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో కేవలం 7 రోజుల గడువు ఇవ్వడం అనేది పూర్తిగా అన్యాయం.ఈ విధానం ద్వారా వెలువడుతున్న సందేశం స్పష్టంగా ఉంది: "అప్లై చేయలేని పరిస్థితి సృష్టించండి తర్వాత లబ్ధిదారులు లేరని చెప్పండి."

### నిధుల మళ్లింపు, అసలు బాధ్యత ఎవరిది.?

తక్కువ గడువు, అవగాహన లోపం వల్ల అర్హులు అప్లై చేయలేకపోతే, అదే కారణంగా ప్రభుత్వం నిధులను ఇతర పథకాలకే మళ్లించడం అత్యంత అన్యాయం.
ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు, ఎస్సీ వర్గాల హక్కులపై నేరుగా దాడి. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలపై మోపడం ఎంతవరకు సమంజసం.?

### సామాజిక న్యాయం , మాటల్లో కాదు, అమల్లో ఉండాలి

ఎస్సీ వర్గాల అభివృద్ధి పేరుతో పథకాలు ప్రకటించడం సులభం. కానీ వాటిని నిజంగా అర్హులైన ప్రజలకు అందించడం ప్రభుత్వ అసలు బాధ్యత.
ప్రస్తుతం ఉన్న పరిస్థితి స్పష్టంగా ఒక సందేశం ఇస్తోంది, ప్రచారం ముందుకు, ప్రజల అభివృద్ధి వెనుకకు. ఈ విధానం మారకపోతే, పథకాలు కేవలం రాజకీయ ప్రచారంగా మిగిలిపోతాయి. ప్రభుత్వం వెంటనే మేల్కొని, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలి. అదే నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం అవుతుంది.

# సచివాలయ ప్రధాన ద్వారం (బాహుబలి) తెరిచి ఉంచండి





హైదరాబాద్ (ప్రశ్నాన్యూస్) హైదరాబాద్ నగరంలో హుస్సేన్ సాగర్ తీరాన, గత ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం తెలంగాణ ప్రభుత్వ పరిపాలనకు ప్రధాన కేంద్రం. అత్యాధునిక హంగులు, పచ్చధనంతో నిర్మించిన ఈ సచివాలయ ప్రాంగణం 2023లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. షాపూర్జీ పల్లోంజీ సంస్థ నిర్మించిన ఈ భవన ప్రాంగణంలో విశాలమైన పచ్చికబయళ్ళతో అహ్లాదకర వాతావరణం ఉంటుంది.

నాలుగు ప్రక్కల నిర్మించిన భారీ ద్వారాలు, లిఫ్టులు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విజిటర్స్‌కు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. అయితే వాస్తు శాస్త్రాన్ని వడబోసి ఎన్నో జాగ్రత్తలతో నిర్మించిన ఈ భవనానికి తూర్పు వైపు ఎంతో హుందాగా నిర్మించిన ప్రధాన ద్వారాన్ని (బాహుబలి ద్వారం) ఎప్పుడు మూసి ఉంచడంలోని రహస్యం బోధపడడం లేదు. అత్యంత ప్రాచూర్యం పొంది, పాలనకు, అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజోపయోగ పథకాల రూపకల్పనకు, క్యాబినెట్ సమావేశాలకు వేదికైన సచివాలయ భవన ప్రధాన ద్వారం, భవన ప్రారంభోత్సవం నుండి నేటి వరకు తెరుచుకున్న దాఖలాలు లేవు. ప్రతి నిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పనుల పురోగతి సమాచారం కోసం వచ్చే వారితో ఎంతో హడావిడిగా ఉండే సచివాలయం ప్రధాన ద్వారం మూసి ఉంచడంపై ముఖ్యమంత్రి దృష్టి సారించి ఆఫీస్ సమయంలో(ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు) తూర్పు దిశగా ఉన్న ప్రధాన ద్వారం (బాహుబలి ద్వారం) తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ధర్పల్లిలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు రెడ్ రిబ్బన్ క్లబ్,ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన దాని నిర్మూలన అనే అంశంపై వ్యాస రచన పోటీలు పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరిగిందని ఇందులో 90 మంది విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి తెలిపారు. వ్యాసరచన పోటీలలో మొదటి, రెండవ స్థానాలు దక్కించుకునే విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా ఎస్ శ్రీరామ్, డా బి ప్రభాకర్, డా జి శ్రీనివాస్ రెడ్డి, డా పి రవిరాజ్, డా ఎం కుమారస్వామి, డా సిహెచ్ రామచందర్, అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోజువారి బజార్, సంత వేలం




ధర్పల్లి(ప్రశ్న న్యూస్ ) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ధర్పల్లి యొక్క తైబజార్ వేలం రోజువారి సంత, వారాంతపు సతీత 2026-27 సంవత్సరానికి సంబంధించినటువంటి వేలంపాట మండల పంచాయతి అధికారి ఆధ్వర్యంలో తేదీ 28-03-2026 శనివారం రోజున ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు ఈ వేలం నందు పాల్గొనగలని జీ పి శ్రీనివాస్ తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో

### శ్రీ సీతా రాములోరి దివ్య కళ్యాణంకు ఏర్పాట్లు పూర్తి

**- భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలి**

**- అనంతపల్లి గ్రామ ఉప సర్పంచ్ : గోడిశెల తిరుపతి గౌడ్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, అనంతపల్లి గ్రామంలోని స్థానిక ఆలయంలో రేపు శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల దివ్య కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు గ్రామ ఉప సర్పంచ్ గొడిశెల తిరుపతి గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు . ఆలయ ప్రాంగణంలో శుభ్రత, తాగునీరు, విద్యుత్ వెలుగులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి గ్రామ యువకులు, పెద్దలు సహకరిస్తున్నారని తెలిపారు.

## హెల్లా ఇఫ్రా మార్కెట్ కంపెనీ

### కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

**మేడ్చల్ జిల్లా బీఆర్టీయూ అధ్యక్షులు సంబు ప్రభాకర్ డిమాండ్**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) పొట్టకూటి కోసం వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులను హెల్లా ఇఫ్రా మార్కెట్ కాంక్రిట్ కంపెనీ యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తోందని మేడ్చల్ జిల్లా బీఆర్టీయూ అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జీహెచ్ఎంసీ పరిధిలోని మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద ఉన్న హెల్లా ఇఫ్రా మార్కెట్ కాంక్రిట్ కంపెనీను సంబు ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు నెలలుగా కంపెనీలో సెక్యూరిటీ ఉద్యోగాలు చేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని బాధిత కార్మికులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ విషయమై సంబంధిత కాంట్రాక్టర్‌ను ప్రశ్నించగా, "కంపెనీ నుంచే బిల్లులు రాలేదు" అంటూ సమాధానం చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టాల్సి వస్తుందని సంబు ప్రభాకర్ హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అంతేకాకుండా, బాధిత కార్మికులకు తాము అండగా ఉంటామని, వారి పెండింగ్ జీతాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని సంబు ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

## మల్కాపూర్ సర్పంచ్ తులసి - గంగయ్య ఆధ్వర్యంలో

# వైద్య శిబిరం విజయవంతం

**- కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం**

**- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- మల్కాపూర్ గ్రామ సర్పంచ్ : మడ్లపల్లి తులసి - గంగయ్య**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, మల్కాపూర్ గ్రామంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో గ్రామ సర్పంచ్ మడ్లపల్లి తులసి-గంగయ్య,గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 150 మందికి పైగా గ్రామ ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సహకారంతో శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, బీపీ, జీఆర్‌బీఎస్, ఈసీజీ వంటి ముఖ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించగా, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో డాక్టర్ కన్సల్టేషన్ కూడా అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి వైద్య సేవలు అరుదుగా లభిస్తాయని, అందరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడపల్లి తిరుపతి, వార్డు సభ్యులు అతికం మునిందర్, అమిరిశెట్టి గంగయ్య, మల్లారపు లక్ష్మణ్, మల్లారపు విజయ, గడ్డమీది శ్రావణి-ప్రసాద్, కోరెపు జయంత్, అక్కెనపల్లి ప్రత్యుష-అరుణ్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ్ సాగర్ రావును వెంటనే

# మంత్రివర్గంలోకి తీసుకోవాలి

**- పూదరి సునీత ప్రభాకర్**

**ఉమ్మడి ఆదిలాబాద్ లోనే ఏకైక ప్రజాకర్షక నేతగా పేరు**

**కష్టకాలంలో పార్టీకి అండగా ప్రేమ్ సాగర్ రావు సురేఖ దంపతులు**





మంచిర్యాల ( ప్రశ్న న్యూస్ )మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును మంత్రివర్గంలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను 39 డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ దంపతులు కోరారు. ఈ మేరకు త్వరలోనే క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ జరగనుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును వెంటనే మంత్రి పదవి ఇచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. లేని పక్షంలో మంత్రివర్గంలో ఉన్న 2 ఖాళీలు రిజర్వ్ చేసిన వాటిల్లో నుంచి ప్రేమ్ సాగర్ రావుకు మంత్రి పదవి ఖరారు చేయాలన్నారు.

### సగం పాలనా కాలం గడిచింది..


ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 3 ఏళ్ల కాలం గడుస్తోందని , ఇంకెప్పుడు మంత్రి పదవి ఇస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ , కేసీఆర్ పాలనా కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే కాంగ్రెస్ పార్టీకి పెద్దన్నగా వ్యవహరించి, కోట్లాది రూపాయలను ప్రజల కోసం , పార్టీ కోసం ఖర్చు చేశారని గుర్తు చేశారు. అలాంటి ప్రజా నాయకుడికి ప్రజా ప్రభుత్వ క్యాబినెట్ లో చోటు లేకపోవడం తీవ్ర విచారకరం అని ఆవేదన వ్యక్త పరిచారు. ఎట్టిపరిస్థితుల్లోనూ తమ నాయకుడికి మంత్రి పదవి ఇచ్చి తగిన రీతిలో గౌరవం ఇవ్వాలని, అంతేగానీ కార్పొరేషన్ స్థాయి పదవులతో న్యాయం జరగదని స్పష్టం చెప్పారు. ప్రేమ్ సాగర్ రావు లాంటి ప్రజా బలం ఉన్న మాస్ లీడర్ కి మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీకి , ప్రభుత్వానికి విలువ లేదని చెప్పారు. ప్రేమ్ సాగర్ రావు సతీమణి సురేఖమ్మ సైతం డీసీసీ అధ్యక్షురాలిగా మంచిర్యాల కాంగ్రెస్ రాజకీయాలను సమర్థంగా నడిపించి , పార్టీకి విశేష సేవలు అందించారని , జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత పెంచారని పూదరి సునీత ప్రభాకర్ దంపతులు కొనియాడారు.

### సోనియా గాంధీ , రాహుల్ గాంధీ న్యాయం చేయాలి

త్వరలోనే ఆయనకు క్యాబినెట్ లో చోటు దక్కుతుందని ఆశిస్తున్నామని , ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం , ఏఐసీసీ చీఫ్ ఖర్గే , సోనియా గాంధీ , రాహుల్ గాంధీ కలుగజేసుకుని ప్రేమ్ సాగర్ రావు పార్టీకి చేసిన సేవలను గుర్తించాలని కోరారు.

## మత సామరస్యానికి ప్రతీక హజరత్ షా మొహ్మద్ షాబీలుల్లా ఉర్సు వేడుకలు

**ఉర్సు వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ లో హజరత్ షా మొహ్మద్ షాబీలుల్లా ఉర్సు వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఉర్సు వేడుకల్లో పాల్గొని దర్గా వద్ద చాదర్ సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి కోసం దువా చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు, మత పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, ఉర్సు వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి పాల్గొనడం మన సంస్కృతికి నిదర్శనమని అన్నారు. వేడుకల్లో భాగంగా ఫాతేహా ప్రార్థనలు, ప్రత్యేక దువాలు, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్, ఎల్లంపేట మున్సిపల్ కౌన్సిలర్లు విగ్నేశ్వర్ రెడ్డి, సారా ముత్యాలు గౌడ్, ఎండి ఆరిఫ్, మాజీ సర్పంచ్ సంజీవరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ పాషా టిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్ ముదిరాజ్, సల్ల వెంకటేష్ యాదవ్, గౌన్ కాడి ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## అనాధగా మారిన చిన్నారికి బిఎంఎస్ కార్మికుల ఆర్థిక సాయం

**గౌతమి భవిష్యత్తుకు రూ.1.06 లక్షల నగదు అందజేత**

**- ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )అనాధగా మారిన చిన్నారి గౌతమి భవిష్యత్తుకు తమ వంతు సహాయం, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బిఎంఎస్ మేడ్చల్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, భార్గవ్ నాయుడు తెలిపారు. బుధవారం మేడ్చల్ కేఎల్ఆర్‌లోని బిఎంఎస్ కార్మికుల సంఘం కార్యాలయంలో చిన్నారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కార్మికుల వద్ద నుంచి పోగుచేసిన రూ.1 లక్ష 6 వేల నగదును అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఏడాది చిన్నారి గౌతమి తల్లి మృతి చెందగా, అనంతరం మేస్త్రి పని చేసే తండ్రి కూడా చిన్నారిని వదిలి వెళ్లడంతో ఆమె భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. చిన్నారి పరిస్థితిని గమనించిన కార్మికులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, భవిష్యత్తులో ఉపయోగపడేలా ఈ నగదును సమీకరించి అందజేశారని తెలిపారు. ఇక ముందు కూడా చిన్నారికి ఎలాంటి అవసరం వచ్చినా మేడ్చల్ బిఎంఎస్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

అదేవిధంగా, భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు అందించే కార్డులను తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఈ కార్డుల ద్వారా కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితా ప్రత్యేక (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)

## బూత్ స్థాయి సమగ్ర సవరణపై శిక్షణ

### బీ.ఎల్.ఓల గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై బూత్ లెవెల్ అధికారులకు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శిక్షణ నిర్వహించారు. అయితే, శిక్షణ కార్యక్రమానికి పలువురు బీ.ఎల్.ఓలు హాజరు కాకపోవడాన్ని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎంతో కీలకమైన శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా పరిగణించారు. గైర్హాజర్ అయిన బీ.ఎల్.ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బాధ్యులపై తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తరహా నిర్లక్ష్యం కారణంగానే ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందని, బీ.ఎల్.ఓలు శిక్షణకు గైర్హాజరు అయితే మీరేం చేస్తున్నారంటూ సూపర్వైజర్లపై కూడా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే మూకుమ్మడి సస్పెన్షన్లకు కూడా వెనుకాడేది లేదని బీ.ఎల్.ఓలుగా వ్యవహరిస్తున్న మెప్మా ఆర్.పీలు, అంగన్వాడీ సిబ్బంది, వార్డు ఆఫీసర్లకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. బీ.ఎల్.ఓలు నిర్వర్తించవలసిన విధులు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలు, ఎన్యుమరేషన్ ఫారం నింపాల్సిన విధానం, క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు జ్ఞానేశ్వర్, సంతోష్ కుమార్ లు అవగాహన కల్పించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల సహకారంతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సౌత్, నార్త్ తహసిల్దార్లు శ్రీధర్, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ సభ్యులుగా నియమింపబడిన సభ్యులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ భవన్ లో నియమాక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమింపబడిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీలో చోటు లభించడం అనేది సులువైన విషయం కాదు అని పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన మీ అందరికీ పదవులు రావడం సంతోషంగా ఉంది అని తెలియజేశారు. జిల్లా కార్యవర్గంలో చోటు దక్కించుకున్న ఉపాధ్యక్షులు, కోశాధికారి అధికార ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు ఇప్పటినుండి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రతి మండలంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా కృషి చేయాలని నగేష్ రెడ్డి సూచించారు. జిల్లా కమిటీలో అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తులకు స్థానం కల్పించడం జరిగిందని, కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత మన పైన ఉంది అని, అదేవిధంగా ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూడా మన పైన ఉంది అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ,రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి సంవత్సరానికి 12,000 వంటి పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని ,అందరూ కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని నగేష్ రెడి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు జిల్లా కార్యవర్గాన్ని నియమించడం జరిగిందని జిల్లాలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి , రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత ఉత్సాహంతో ముందుకు వెళుతూ రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తుంది అని నగేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం భక్తవత్సలం, కౌడపు శరత్, గోళ్ళ ఎర్రన్న, ప్రవీణ్ కుమార్ గౌడ్, జయ లలిత,పైసా ఎల్లయ్య,పవన్ కుమార్, ముస్కు వెంకట రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాదు జిల్లాలో పెట్రోల్ , డీజిల్ కొరత లేదు ఎలాంటి వదంతులను నమ్మవద్దు

### తప్పుడు ప్రచారాలతో ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తే శిక్ష తప్పదు

### పోలీస్ కమీషనర్ వెల్లడి



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) జిల్లాలో పెట్రోల్ , డీజిల్ కొరత లేదని నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ , ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని , సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని పోలీస్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు.జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని , వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే , సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రోడ్డుపై ప్రమాదకరంగా మారిన మ్యాన్ హోల్

### - వెంటనే మరమ్మతులు చేపట్టాలి - ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్





మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి డివిజన్ వార్డు ఆఫీస్ నుండి అప్రైల్ పార్క్ మైసమ్మగూడ వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్ హోల్ ప్రమాదకరంగా మారిందని గుండ్ల పోచంపల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ అన్నారు. గత కొన్ని నెలలుగా ఈ మ్యాన్ హోల్ గుంత ఇలాగే పగిలిపోవడంతో ఉదయం సాయంత్రం సమయంలో ట్రాఫిక్ జామ్ అవ్వడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ ప్రధాన దారి గుండా నిత్యం వందలాది మంది విద్యార్థులు కాలేజీకి వెళుతూ ఉంటారని,అలాగే పక్కనే ఉన్న అప్పారెల్ ఎక్స్పోర్ట్ పార్క్ లో పనిచేసే వివిధ కంపెనీల కార్మికులు కూడా ఈ రోడ్డు గుండానే ప్రయాణం చేస్తారని, హెవీ వెహికల్స్ వెళ్లడంతో గతంలో చాలా ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు.ఈ ప్రధాన రహదారిలో అనేక చోట్ల మ్యాన్ హోల్ లు పగిలిపోయి అలాగా తెరిచి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారని పేర్కొన్నారు. మ్యాన్ హోల్ లో నాణ్యత లేకపోవడం వల్లే పలుమార్లు పగిలిపోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ఈ మ్యాన్ హోల్ సమస్యను పరిష్కరించాలని అలాగే సదర్ కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవాలని కుండ భానుచందర్ కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష

### - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశం - కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈలతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి సాధించడం లేదని నిలదీశారు. నెల రోజుల తర్వాత మళ్లీ తాను సమీక్ష చేస్తానని, తప్పనిసరిగా పురోగతి కనిపించాలని సూచించారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులు అందరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పనులు చేపట్టేందుకు సంసిద్ధంగా లేని వారి పేర్లను లబ్ధిదారుల జాబితా నుంచి రద్దు చేసి, అర్హులైన కొత్త వారికి కేటాయించాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఆటంకాలు తలెత్తకుండా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేశామని కలెక్టర్ గుర్తు చేశారు. అయినా కూడా నిర్మాణాలను చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు దాటినా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల పేర్లను సైతం రద్దు చేసి, కొత్త వారికి కేటాయించాలని ఆదేశించారు. తదుపరి సమీక్ష నాటికి ఏ ఒక్క ఇల్లు కూడా నాట్ గ్రౌండింగ్ జాబితాలో ఉండకూడదని, లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. బేస్ మెంట్ లెవెల్ దాటిన ఇళ్లు అన్నీ నెల రోజుల్లో రూఫ్ లెవెల్ వరకు చేరుకునేలా చూడాలన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎవరైనా అవినీతికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, హౌసింగ్ ఇంచార్జి పీ.డీ గంగాధర్, ఈ.ఈ నివర్తి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈ లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణలపై స్పష్టత నిచ్చిన సుప్రీంకోర్టు

### ప్రలోభాల మత మార్పిడులపై అప్రమత్తంగా ఉండాలి

### సామాజిక వివక్ష నిర్మూలనకు అందరం కృషి చేద్దాం

### బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ ) సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై రాజ్యాంగబద్ధమైన నిబంధనలను మరోసారి స్పష్టంగా గుర్తు చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ లేదా ముస్లిం మతాలలోకి మారిన వారు, హిందూ మతానికి చెందినవారిగా చూపిస్తూ ఎస్సీ సర్టిఫికెట్ తీసుకోవడం లేదా ఎస్సీ రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించడం చట్టబద్ధం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉందని, హిందూ సమాజంలో దళితులపై కొనసాగిన కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అన్యాయాల కారణంగానే ఎస్సీలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఇదే విధంగా ఎస్టిలకు కూడా ప్రత్యేక సామాజిక రక్షణలు వర్తిస్తాయని సుప్రీంకోర్టు తీర్పు మరోసారి తెలియజేసింది. సుప్రీంకోర్టు తీర్పు అట్లా హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. కొంతమంది హిందూ సమాజంలోని వివక్షలను చూపిస్తూ దళిత హిందువులను ఇతర మతాలలోకి ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో, దళిత హిందువులు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామని అలాగే, ఇప్పటికే ఇతర మతాలలోకి మారిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు తిరిగి తమ మూల సాంస్కృతిక, సామాజిక విలువలను ఆలోచించి హిందూ సమాజంలోకి రావాలని పిలుపునిస్తున్నాం అన్నారు. అయితే హిందూ సమాజంలో ఇంకా ఎక్కడైనా వివక్ష, అంటరానితనం, దూరాచారాలు ఉంటే వాటిని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిదీ. సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం నెలకొనేలా అందరం కలిసి కృషి చేయాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి తన ఇష్టానుసారం ఏ మతాన్ని అయినా అనుసరించే హక్కు కల్పించింది. కానీ మోసపూరిత మార్పిడులు, తప్పుడు ధృవపత్రాలు, చట్టవిరుద్ధ ప్రయోజనాల కోసం వ్యవస్థను దుర్వినియోగం చేయడం ఆమోదయోగ్యం కాదని సామాజిక న్యాయం - రాజ్యాంగ పరిరక్షణ - నిజాయితీతో కూడిన ధృవపత్రాల వ్యవస్థే దేశ ప్రజాస్వామ్య బలానికి పునాది అని పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. క్రిస్టియన్ మత ప్రచారకులు ఫాస్టర్లు. ఇప్పటికి అయిన దళిత హిందువులు క్రిస్టియన్ మతంలోకి మరోద్దు. క్రిస్టియన్ లోకి మారిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు మళ్ళీ హిందు మతంలోకి తిరిగి రావాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నామని హిందు మతంలో వివక్ష అంటరానితనం తో పాటు అన్ని దూరచారాలు తొలగించడానికి అందరం కలిసి కృషి చేద్దా అన్నారు. ప్రలోబాలకు మోసపూరిత కుట్రలు లేకుండా ఎవరైనా రాజ్యాంగ బద్దంగా స్వేచ్ఛగా హిందు క్రిస్టియన్ ముస్లిం మరే హక్కు ప్రతి భారతీయులకు ఉందన్నారు.

## ప్రజల భద్రతే లక్ష్యం సొంత నిధులతో వార్డులో ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో నర్సరీ సమీపంలో ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రజల భద్రత దృష్ట్యా సురక్షితమైన మరియు అనుకూలమైన ప్రదేశానికి సొంత ఖర్చులతో వాడు కౌన్సిలర్ బాచుపల్లి అర్చన మార్చించడం జరిగింది. ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ వాచ్‌పల్లి అర్చన శ్రీనివాస్ మాట్లాడుతూ, నర్సరీ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం వల్ల స్థానిక ప్రజలు, చిన్నారులు, ప్రయాణికులకు ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని, అందుకే ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి మార్పిడి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ఈ చర్య తీసుకున్నామని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ట్రాన్స్‌ఫార్మర్‌ను సొంత ఖర్చులతో మార్చించడం అభినందనీయమని తెలిపారు.

## వేములవాడలో ఈ-సేవా కేంద్రం అవసరం

### - సిపిఎం పార్టీ నేత : గురుజాల శ్రీధర్



వేములవాడ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ ఆన్‌లైన్ సేవలు పొందేందుకు వేములవాడ డివిజన్ ప్రజలు సిరిసిల్లకు వెళ్లాల్సి వస్తోందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గురుజాల శ్రీధర్ అన్నారు. స్థానికంగా ఈ-సేవా కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ, ప్రైవేట్ మీ సేవ కేంద్రాల్లో అధిక ఛార్జీలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వేములవాడలో ప్రభుత్వ ఈ-సేవా కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆయన కోరారు.

## దుల్కర్ సల్మాన్ గురించి ఆసక్తికర విషయాన్ని

# వెల్లడించిన శృతి హాసన్



వెండితెరపై స్టార్ కిడ్స్‌గా అడుగుపెట్టిన శృతి హాసన్, దుల్కర్ సల్మాన్ తమకంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. మరోవైపు, వీరి మధ్య చిన్నప్పటి నుంచే ఒక వింతైన స్నేహం ఉందన్న విషయం తాజాగా బయటపడింది. వీరిద్దరూ చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి... దుల్కర్‌తో తనకున్న స్పెషల్ మెమొరీస్‌ను పంచుకున్నారు. తామిద్దరూ చెన్నైలోని రెండు వేర్వేరు ప్రముఖ పాఠశాలల్లో క్లాస్‌మేట్స్‌గా ఉన్నామని, స్టార్ కిడ్స్ అనే ఫీలింగ్ లేకుండా చాలా సాధారణంగా పెరిగామని శృతి చెప్పుకొచ్చారు. స్కూల్లో ఉన్నప్పుడు దుల్కర్ తనను 'సోంబి' అని పిలిచి ఆటపట్టించేవాడట. దానికి కారణం.. అప్పట్లో స్కూల్ ఫంక్షన్‌లో శృతి 'సోంబి' అనే పాటను పాడటమే. ఆ పాట విన్నప్పటి నుంచి దుల్కర్‌కు ఆమె పేరు 'సోంబి' అయిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, స్కూల్లో ఉన్న చాలామంది పిల్లలకు ఆమె పేరు శృతి అని కూడా తెలియదట. కేవలం 'కమల్ హాసన్ కూతురు' అని మాత్రమే గుర్తుంచుకునేవారని నవ్వుతూ గుర్తు చేసుకున్నారు. చిన్నప్పుడు క్లాస్‌మేట్స్‌గా అల్లరి చేసిన ఈ ఇద్దరూ, ఇప్పుడు పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో కలిసి నటించబోతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ సరసన శృతి హాసన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని సమాచారం.

## రామ్‌చరణ్ రేపటి నుంచి షూటింగ్‌లో పాల్గొంటారు: 'పెద్ది' సినిమా టీమ్



మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ గాయపడిన ఘటనపై 'పెద్ది' సినిమా టీమ్ స్పందించింది. ప్రస్తుతం రామ్‌చరణ్ కోలుకుంటున్నారని తెలిపింది. చిత్రం షూటింగ్ జరుగుతున్న సమయంలో సెట్స్‌లో ఆయన కుడి కంటికి స్వల్పగాయమైనట్లు తెలిపింది. ఈ గాయానికి గాను చికిత్స తీసుకున్నట్లు వెల్లడించింది. రామ్‌చరణ్‌కు అయిన గాయంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని అభిమానులకు సూచించింది. ఈ గాయంపై ఎలాంటి అనవసర ప్రచారాలను నమ్మవద్దని కోరింది. ఈ గాయం నుంచి కోలుకుంటున్న రామ్‌చరణ్ రేపు చిత్రీకరణలో పాల్గొంటారని వెల్లడించింది. రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతుండగా స్వల్పగాయమైంది. గాయమైనచోట నాలుగు కుట్లు పడినట్లుగా తెలుస్తోంది. కాగా, ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయాలని భావిస్తున్నారు.

## వయసు కాదు కెమిస్ట్రీ ముఖ్యం..

# అక్షయ్ కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన రాబోయే చిత్రం 'భూత్ బంగ్లా'లో కథానాయిక వామిక గబ్బితో నటిస్తున్న విషయంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. తనకంటే వయసులో చాలా చిన్నవారైన హీరోయిన్లతో రొమాన్స్ చేయడంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ విమర్శలపై మాట్లాడుతూ.. సినిమాల్లో పాత్రల మధ్య కెమిస్ట్రీనే ప్రధానం తప్ప వయసు కాదని అక్షయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. కథ, దర్శకుడి విజన్ ప్రకారమే నటీనటుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక నటుడిగా విభిన్నమైన పాత్రలు పోషించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రేక్షకులు సినిమాను వినోద సాధనంగానే చూడాలని కోరారు. గత కొంతకాలంగా అక్షయ్ కుమార్ తన చిత్రాల్లో తన కంటే 20–30 ఏళ్లు చిన్నవారైన హీరోయిన్లతో నటిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఇప్పుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో వస్తున్న 'భూత్ బంగ్లా'లో కూడా యువ నటి వామిక గబ్బి హీరోయిన్‌గా ఎంపికవడంతో ఈ చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. చాలా కాలం తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో హారర్ కామెడీ జానర్‌లో 'భూత్ బంగ్లా' చిత్రం రాబోతోంది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'భూల్ భులైయా' తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండబోతోందని ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అక్షయ్, వామికతో పాటు ప్రముఖ హాస్యనటులు పరేష్ రావల్, రాజ్ పాల్ యాదవ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఇష్టమైన వారు దూరమవుతారని తెలిసినా.. ఆ బాధ తప్పదు": త్రిష ఎమోషనల్ వీడియో!



దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది అందాల భామ నటి "త్రిష". తమిళ చిత్రసీమలో నిత్యం వార్తల్లో నిలిచే నటి త్రిష, ఇటీవల విజయ్‌తో సంబంధించిన వివాదాల కారణంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో తన పెంపుడు జంతువులతో కూడిన మరో కోణాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం అభిమానుల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. కాగా త్రిషకు కుక్కల పట్ల అమితమైన ప్రేమ ఉంటుందని తెలిసిందే. "కొడుకు"గా భావించి ఎన్నేళ్లుగానో పెంచుకున్న జోరో, 2024 చివరిలో మరణించడంతో ఆమె తీవ్ర మనోవేదనకు లోనైంది. ఆ సమయంలోని సోషల్ మీడియా పోస్టులు ఆమె అనుబంధాన్ని స్పష్టం చేశాయి. ఆ బాధ నుండి నెమ్మదిగా కోలుకున్న త్రిష, 2025 ఆరంభంలో ఇజ్జీ అనే శునకాన్ని దత్తత తీసుకుని, కూతురిలా పెంచుతోంది. ఇటీవల ఇజ్జీకి స్నానం చేయిస్తున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా, అందులోని వాత్సల్యం చాలా మందిని ఆకర్షించింది. "పెంపుడు జంతువులను పెంచడం కష్టమైనా, ఆనందం ఎంతో ఎక్కువ" అని పలువురు వ్యాఖ్యానించారు. ఆ తర్వాత త్రిష పంచుకున్న మరో వీడియో తీవ్ర చర్చకు దారితీసింది. "కుక్కలు మనకంటే తక్కువగా జీవిస్తాయని తెలిసినా, జీవితంలోకి ఆహ్వానిస్తాం. అవి దూరం అయినప్పుడు మనసు ముక్కలవుతుందని తెలిసినా, ఆ బాధను మళ్లీ అనుభవించడానికి సిద్ధపడతాం." ఈ వ్యాఖ్యలు అభిమానులను ప్రభావితం చేశాయి. త్రిష ఇంకా జోరోను తలచుకుని బాధపడుతోందని దీని ద్వారా స్పష్టమైంది. ఇక తెలుగు, తమిళం, కన్నడ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించింది. మధ్యలో కాస్త బ్రేక్ తీసుకున్న ఈ భామ.. సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. పొన్నియన్ సెల్వన్ సినిమాతో మళ్లీ ఫుల్ క్రేజ్ సంపాదించుకుంది. అయితే థగ్ లైఫ్, ఐడెంటిటీ, విదాయముర్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించలేకపోయాయి. ప్రస్తుతం త్రిష తమిళంలో కరుప్పు.. తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో విశ్వంభర సినిమాల్లో నటిస్తుంది. అలానే విజయ్ సేతుపతితో 96 సీక్వెల్ లో నటించనుంది.

## బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న

# రణ్‌వీర్ సింగ్ మూవీ



బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించిన మోస్ట్ అవేటెడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్: ది రివెంజ్ బాక్సాఫీస్ వద్ద అప్రతిహత జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ భారీ సీక్వెల్ విడుదలైన తొలి రోజు నుంచే కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం 6 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.919 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇండియాలో మాత్రమే ఈ సినిమా రూ.687.43 కోట్ల గ్రాస్ కలెక్షన్లు నమోదు చేయడం విశేషం. సుమారు 3 గంటల 49 నిమిషాల భారీ రన్ టైమ్ ఉన్నప్పటికీ ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. యాక్షన్, ఎమోషన్, దేశభక్తి అంశాల మేళవింపుతో సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ ఆదరణే కలెక్షన్ల రూపంలో కనిపిస్తోంది. వీక్‌డేస్‌లో కూడా సినిమా ప్రభంజనం కొనసాగుతోంది. 5వ రోజు: రూ.65 కోట్లు, 6వ రోజు (మార్చి 24): రూ.56.55 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. మంగళవారం థియేటర్ల ఆక్యుపెన్సీ 36.6% గా నమోదవ్వడం సినిమా స్టామినాను చూపిస్తోంది. కేవలం ఆరు రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు సాధించడం ద్వారా ధురంధర్: ది రివెంజ్ వేగంగా రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరే దిశగా దూసుకుపోతోంది. ఇదే ట్రెండ్ కొనసాగితే, బాలీవుడ్‌లో అత్యంత వేగంగా 1000 కోట్ల మార్క్ అందుకున్న చిత్రంగా రికార్డు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 17,910 షోలతో సినిమా భారీగా ప్రదర్శితమవుతోంది. హిందీ వెర్షన్: రూ.52.00 కోట్లు (36.7% ఆక్యుపెన్సీ), తెలుగు వెర్షన్: రూ.3.10 కోట్లు (42.0% ఆక్యుపెన్సీ), తమిళ వెర్షన్: రూ.1.10 కోట్లు రాబట్టగా తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమాకు మంచి స్పందన రావడం గమనార్హం. జియో స్టూడియోస్, దీ62 స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ తన పవర్‌ఫుల్ యాక్షన్‌తో ఆకట్టుకున్నాడు. అతనితో పాటు అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెరిశారు. ఈ సినిమా వాస్తవ సంఘటనల ఆధారంగా, ముఖ్యంగా 26/11 ముంబై ఉగ్రదాడులు నేపథ్యంగా తెరకెక్కిన అండర్‌కవర్ ఆపరేషన్ కథతో ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తోంది.

## ప్రముఖ యాంకర్ శ్రీముఖి 'ఫుర్సత్' రెస్టారెంట్‌తో హాస్పిటాలిటీ రంగంలోకి అడుగు



**హైదరాబాద్,** మాధాపూర్‌లోని క్యాపిటల్ పార్క్, హైదరాబాద్ లో ప్రముఖ టెలివిజన్ వ్యక్తిత్వం శ్రీముఖి సమక్షంలో ఫుర్సత్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది. శ్రీముఖి తన పార్ట్నర్స్ శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులు, మీడియా ప్రతినిధులు, ఆహ్వానితులు హాజరై, మల్టీ–కుయిజిన్ వంటకాలతో పాటు ఆకర్షణీయమైన వాతావరణాన్ని కలిపిన ప్రత్యేక డైనింగ్ కాన్సెప్ట్‌ను ఆస్వాదించారు. ఫుర్సత్ రెస్టారెంట్ ప్రారంభ సందర్భంగా శ్రీముఖి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ: "నాకు భోజనం చాలా ఇష్టం, ముఖ్యంగా చికెన్ వంటకాలు?బిర్యానీ, ఇంటి స్టైల్ కర్రీలు చాలా ఇష్టం. అలాగే వెజిటేరియన్ వంటకాలు కూడా నేను ఇష్టపడతాను. ఫుర్సత్ రెస్టారెంట్‌లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ఇది కేవలం ఒక రెస్టారెంట్ మాత్రమే కాదు?ఇది ఒక అనుభూతి, ఒక వాతావరణం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి రిలాక్స్ అవ్వడానికి ఇది మంచి ప్రదేశం. అందుబాటు ధరలు, ప్రత్యేక వంటకాలు నల్లి గోష్ట్ బిర్యానీ?, మరియు సుమారు ×300 మంది కూర్చునే సదుపాయంతో పాటు బ్యాంక్వెట్ సౌకర్యాలు కలిగి ఉండటం వల్ల, హైదరాబాద్‌లో మంచి ఆహారం మరియు వేడుకల కోసం ఒకే చోటుగా ఫుర్సత్ నిలుస్తుందని ఆశిస్తున్నాం," అని అన్నారు.

## బోయినిపల్లి పీహెచ్‌సీలో

## ప్రత్యేక వైద్య శిబిరం - 227 మందికి సేవలు

**- ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

**- బోయినిపల్లి ఎంపిడిఓ : భీమా జయశీల**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎంపీడీఓ జయశీల, తహసీల్దార్ నారాయణ, ఎంపీవో శ్రీధర్, గ్రామ సర్పంచ్ నల్లమోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్,తదితరులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య సమస్యలను నిపుణులైన వైద్యులతో పరీక్షించించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందని, ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని సేవలు అందించారు. డా. సౌమ్య (స్త్రీల వైద్యం), డా. నసీమ (జనరల్ మెడిసిన్), డా. తేజస్విని (పిల్లల వైద్యం), నీలిమ (కంటి వైద్యం), డా. సాయి కళ్యాణ్ (ఎముకలు ు కీళ్ల వైద్యం), డా. మౌనిక (దంత వైద్యం) రోగులను పరీక్షించారు. పీడియాట్రిక్ 38, గైనకాలజీ 7, ఆప్తాలమిక్ 33, జనరల్ మెడిసిన్ 60, డెంటల్ 28, ఆర్థోపెడిక్ 64 మందికి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 227 మందికి మందులు అందజేసి, అవసరమైన వైద్య సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఆర్. కార్తీక్, సూపర్వైజర్ హేమలత,అశోక్,ఫార్మసీ ఆఫీసర్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ భాస్కర్, నర్సింగ్ ఆఫీసర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నియోజకవర్గంలో

## ఓటర్ల జాబితా సవరణకు చర్యలు వేగవంతం

**- “ఒక వ్యక్తికి ఒకే ఓటు” లక్ష్యంతో స్పెషల్ రివిజన్ ప్రారంభం**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజకవర్గంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో వేములవాడ ఆర్డీఓ ఆర్.వి. రాధాబాయి సమావేశం నిర్వహించారు. వేములవాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణపై కీలక సూచనలు చేశారు.దేశంలో ప్రతి వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని చేపడుతోందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో వేములవాడ నియోజకవర్గంలోని 262 పోలింగ్ కేంద్రాలకు ఒక్కొక్క బూత్‌కు ఒకరు చొప్పున మొత్తం 262 మంది బూత్ లెవల్ అధికారులను ఇప్పటికే నియమించినట్లు వివరించారు.అలాగే గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు ప్రతి బూత్‌కు ఒకరు చొప్పున బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి, వారి పూర్తి వివరాలను త్వరితగతిన తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఆర్డీఓ సూచించారు. ఓటర్ల జాబితా శుద్ధి ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వి. నిత్యానందరావు, బీఆర్ఎస్ నాయకుడు పొలాస నరేందర్, బీజేపీ నాయకుడు పిన్నింటి హన్మాండ్లు, టీడీపీకి చెందిన చింతలకోటి రామస్వామి గౌడ్, తహసీల్దార్ ఎ. జయంత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే జైలు - జరిమానా తప్పదు

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**

**- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పట్టణ పోలీసుల కఠిన చర్యలు**

**- 84 మందికి జరిమానాలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్ ) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 84 మంది మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులు పట్టుబడ్డారు.వారిని కోర్టులో హాజరు పరచగా, వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి జరిమానాలు విధించారు. అందులో భాగంగా17 మందికి ఒక్కొక్కరికి రూ.5,000,46 మందికి ఒక్కొక్కరికి రూ.2,000,21 మందికి ఒక్కొక్కరికి రూ.4,000 జరిమానాలు విధించబడినట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

### కౌన్సిలింగ్ ద్వారా మార్పు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి ఎస్.ఐ రామ్మోహన్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకపై మద్యం సేవించి వాహనాలు నడపమని వారితో ప్రతిజ్ఞ చేయించారు.

### పోలీసుల హెచ్చరిక

ఈ సందర్భంగా సి.ఐ వీరప్రసాద్ మాట్లాడుతూ, పట్టణంలో ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో ఉద్యోగాలు, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇలాంటి కేసులు ఇబ్బందులకు దారితీస్తాయని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బొల్లారంలో పారిశ్రామిక అవగాహన సదస్సు

# యువతకు మార్గదర్శనం

**- స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- బొల్లారం సర్పంచ్ : సౌజన్య - మల్లిఖార్జున్**







వేములవాడ (ప్రశ్న న్యూస్ ) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ గ్రామీణ మండలం, బొల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ర్యాంప్ కార్యక్రమం కింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం పారిశ్రామిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సౌజన్య - మల్లిఖార్జున్ అధ్యక్షత వహించగా, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. హనుమంతు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య - మల్లిఖార్జున్ మాట్లాడుతూ గ్రామీణ యువత, మహిళలు ప్రభుత్వ పారిశ్రామిక పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ముద్ర యోజన వంటి పథకాల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు పొందుతూ స్వంత వ్యాపారాలను ప్రారంభించవచ్చని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సులు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.అనంతరం జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. హనుమంతు మాట్లాడుతూ పారిశ్రామికవేత్తగా ఎదగాలంటే అవసరమైన లక్షణాలు, మార్కెట్ పరిశోధన ప్రాముఖ్యతపై వివరించారు. అలాగే పీఎంఎంవై, పీఎంఈజీపి,పీఎం ఎఫ్ఎంఈ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లభించే అవకాశాలను వివరించి యువతను ప్రోత్సహించారు.డిస్ట్రిక్ట్ లెవల్ ట్రైనర్ జి. వంశీకృష్ణ, చార్టర్డ్ అకౌంటెంట్ టి. అంజనేయులు ఉద్యమ్ సర్టిఫికేట్ ప్రాముఖ్యతతో పాటు స్టార్టప్‌లను ఎంఎస్ఎంఈ లుగా ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఈడీసి మేనేజర్ కె. జయంత్, అసిస్టెంట్ మేనేజర్ టి. వెంకట శివసాయి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. సదస్సులో గ్రామ యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యుడికి వేములవాడలో ఘన సన్మానం



వేములవాడ (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన జి. కిరణ్ కుమార్ వేములవాడ బార్ అసోసియేషన్‌కు తొలిసారి విచ్చేయగా, బుధవారం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, రాజన్న చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల నుంచే గొప్ప విజయాలు సాధించాలి

**- విలాసాగర్ గ్రామ సర్పంచ్ :ఏనుగుల కనుకయ్య**

**- ఆటపాటల మధ్య ఆకట్టుకున్న విలాసాగర్ ప్రాథమిక పాఠశాల వేడుకలు**



బోయినిపల్లి (న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ ప్రాథమిక పాఠశాలలో అన్యువల్ డే, వీడ్కోలు కార్యక్రమాన్ని, విద్యార్థులకు ఉచిత షూ పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎనుగుల కనుకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనుకయ్య,ఉప సర్పంచ్ పొత్తూరి శైలజ,వార్డు మెంబర్ జోగు శంకర్ లతో కలిసి పాఠశాల విద్యార్థులకు షూలు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ కనుకయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వ పాఠశాలలు కూడా గొప్ప భవిష్యత్తుకు పునాది వేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నృత్యాలు, పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం,విలాసాగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోలగం శ్రీనివాస్,అంగన్వాడి టీచర్ గోట్ల శైలజ,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితర గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం మెదక్ పట్టణంలో మార్కెట్ యార్డ్ దగ్గరగా ఉన్న ఎం ఎల్ ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో పెండింగ్ ఉన్న రేషన్ షాపులకు బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్ రికార్డులను, ఆన్‌లైన్ రికార్డులను, వెయిం గ్ యంత్రాల రిసిప్ట్‌లను పరిశీలించారు. మూడు నెలల బియ్యం సరఫరా గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జగదీష్,తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో ఉచిత గర్భ కోశా వ్యాధుల శిబిరం ఏర్పాటు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామములో జిల్లా పశు సంవర్ధక శాఖ మరియు నోవార్టీస్ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాదుల నివారణ చికిత్స శిబిరం గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో 24 పశువులకు గర్భకోశ వ్యాదుల చికిత్సలు,2 పశువులకు కృత్రిమ గర్భదరణ ,34 పశువులకు సాధారణ చికిత్సలు మరియు 44 దూడలకు నట్టల నివారణ మందులు వేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వెంకటయ్య ,అసిస్టెంట్ డైరెక్టర్ డా.జనార్ధన్ రావు ,డా.సౌమిత్ కుమార్, డా.వీరేశం ,డా.స్వప్న డా,ప్రియాంక , డా. ఫరీన్, గ్రామ పంచాయతీ మరియు ఇందిరా ప్రభాకర్ గారు,గ్రామ ఉప సర్పంచ్ ,గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామ పాడి రైతులు ,నోవార్టీస్ మరియు నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ వారు గజేందర్,ప్రకాష్ పవన్ మరియు పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఆంజనేయులు మరియు పాడి రైతులు మరియు పశు సంవర్ధక సిబ్బంది ఆంజనేయులు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, వెంకటేష్ యేసుప్రభు తదితరులు పాల్గొన్నారు.


## కిష్టాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా సాదుల చిన్న దుర్గయ్య ఏకగ్రీవం

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు బుధవారం నాడు కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా సాదుల చిన్న దుర్గయ్య ఉపాధ్యక్షుడిగా పుట్నాల చిన్న అంజయ్య క్యాషియర్ గా సాదుల రాములు, కోశాధికారి కొండాపురం కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిష్టాపూర్ గ్రామ లో ఉన్న ముదిరాజ్ కులస్తులకు అందుబాటులో ఉంటూ గంగమ్మ తల్లి వార్షికోత్సవాలు ఘనంగా జరుపుతామని పేర్కొన్నారు రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాలు ముదిరాజులు ముందుండాలని తెలిపారు అనంతరం గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊశయ్య మరియు ముదిరాజ్ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులపై సుత్తితో దాడి

## 5 తులాల బంగారం దోపిడీ

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగరాయి గ్రామంలో మధ్యాహ్న సమయంలో దోపిడి ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి వృద్ధ దంపతులు అంజయ్య, సావిత్రి నివాసంలోకి ప్రవేశించి సుత్తితో దాడి చేసి, వారి వద్ద ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను దోచుకుని బైక్‌పై పరారయ్యాడు. దాడిలో గాయపడిన దంపతులను స్థానికులు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు.అదనపు ఎస్పీ వెంట డియస్పి తూప్రాన్ నరేందర్ గౌడ్, సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్, ఉన్నారు.

# లంచాల దాహంతో ప్రభుత్వానికే టోకర



- టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి అక్రమాలకు హద్దే ఉండదు
- ప్రజల ఫిర్యాదులు లెక్కచేయక సెటిల్మెంట్లకే ప్రాధాన్యత
- ఉప్పల్ జోనల్ కమిషనర్ నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న టౌన్ ప్లానింగ్ అవినీతి అధికారులు
- నగరమంతా అక్రమ నిర్మాణాలతో నిండిపోతున్న కళ్ళు మూసుకున్న పాలకులు
- అవినీతి ఆక్రమాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఉన్నతాధికారులు



**నాచారం (ప్రశ్న న్యూస్)**నాచారం సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు రోజు రోజుకు విపరీతంగా పెరుగుతూ, స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అనుమతులు లేకుండా, అనుమతులకు విరుద్ధంగా, అక్రమ అంతస్తులు, అక్రమ షెడ్లు విచ్చలవిడిగా నిర్మాణాలు సాగుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిశ్శబ్దంగా చూస్తూ ఉండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇలాంటి నిర్మాణాలు కొనసాగడం ఆ సంస్థ ప్రతిష్టకే మచ్చతెస్తోంది.

నాచారం ప్రాంతంలో చిన్న గల్లీ నుంచి ప్రధాన రహదారుల వరకు ఎక్కడ చూసినా నిర్మాణాలే కనిపిస్తున్నాయి. రాఘవేంద్ర నగర్ లోని పక్కింటి నెంబర్ 4-7-11/9 అక్రమ నిర్మాణం జరుగుతుందని ఆయనతోపాటు వీరారెడ్డి నగర్ లో పక్కింటి నెంబర్ 4-77/3/1 ఎలాంటి అనుమతులు లేకుండా పాత ఇంటికి పై అదనపు అంతస్తులు వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదులు చేస్తే అధికారులు సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని చర్యలు మాత్రం అస్సలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కానీ వీటిలో చాలా వరకు అనుమతులు లేకుండా, నిబంధనలు పట్టించుకోకుండా అక్రమ



అంతస్తులతో నిర్మించబడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. నివాస ప్రాంతాల్లో కమర్షియల్ భవనాలు, రోడ్లకు అతుక్కుపోయేలా నిర్మాణాలు, పార్కింగ్ సదుపాయాలు లేకుండా బిల్డింగ్‌లు ఇవి అన్నీ స్థానిక ప్రజల ఇబ్బందులకు కారణమవుతున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా నాచారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది స్పందించకపోవడం ఆశ్చర్యకరం కలిగిస్తోంది. “ఫిర్యాదు చేస్తే వచ్చి చూసి వెళ్తారు కానీ చర్యలు మాత్రం తీసుకోరు, దాని వెనుక లంచాలే కారణమా.? అని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అయితే అధికారులతో కలిసి సెటిల్మెంట్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. ఇది నిజమైతే నాచారం, కాప్రా సర్కిల్ పరిధిలో అవినీతి ఎంత లోతుగా పాతుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక పేరుతో నిర్లక్ష్యం..

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక పేరుతో అధికారులు విధులను నిర్లక్ష్యం చేస్తూ కాలక్షేపం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 99 రోజుల ప్రణాళిక అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసినా వాస్తవానికి ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రం ఎక్కడ కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారుల దృష్టి కేవలం కాగితాలపైనే పరిమితమైపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. రహదారులపై పార్కింగ్ సదుపాయం లేకపోవడం, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు జరగడం వల్ల పాదచారులు ప్రమాదంలో పడుతున్నారు. అగ్ని ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజిన్లు, అంబులెన్సులు చేరుకోవడం కూడా కష్టమవుతోంది. ఈ పరిస్థితులు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయి. ఇక పర్యావరణ పరంగా కూడా ఈ నిర్మాణాలు పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. గ్రీన్ స్పేస్‌లు పూర్తిగా కనుమరుగవుతూ, నీటి పారుదల మార్గాలు మూసుకుపోతున్నాయి. వర్షాకాలంలో చిన్నపాటి వర్షం పడినా నీరు నిల్వ ఉండటం, కాలనీలు మునిగిపోవడం నాచారం పరిధిలో సర్వ సాధారణమైపోయింది. దీనికి ప్రధాన కారణం అనుమతులు లేకుండా నిర్మించిన చాలా భవనాలేనని నిపుణులు చెబుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం పాత్ర ఇక్కడ కీలకం. కానీ అదే విభాగం భారీగా లంచాలు తీసుకొని నిర్లక్ష్యం వహించడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. నిబంధనలు అమలు చేయాల్సిన వారు అవే ఉల్లంఘనలకు మౌనంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. “అవినీతి చేసేది మేమే, చర్యలు తీసుకోవడం మాకు సాధ్యం కాదు” అన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలి డిప్యూటీ కమిషనర్ జోనల్ కమిషనర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అసలు పట్టించుకోవడంలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల కోసం ఉండాల్సిన మున్సిపల్ శాఖ అవినీతితో ప్రజలకు భారంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల పన్నుల ద్వారా జీతాలు పొందుతున్న అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించకపోవడం, లంచాలకు ఆశపడి నిబంధనలను తుంగలో తొక్కడం ఎంతవరకు సమంజసం.?ప్రభుత్వం వెంటనే స్పందించి నాచారం సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేయడం, బాధ్యులైన ఏసీపీ సెక్షన్ ఆఫీసర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేస్తేనే పరిస్థితి మారుతుందని స్థానికులు తెలుపుతున్నారు.

## జోనల్ కమిషనర్ సమస్యలు పట్టించుకోరా.?

ఉప్పల్ జోనల్ కమిషనర్ తన పరిధిలో సమస్యలను అవినీతి అక్రమాలను అసలు పట్టించుకోవడంలేదని సాక్షాత్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు రెచ్చిపోయి మరి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి ఇలా జోనల్ కమిషనర్ పట్టించుకోనప్పుడు ఉండి ఎవరికి ఉపయోగం అని ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో ఉన్న జోనల్ కమిషనర్ అవినీతి అక్రమాలను సమస్యలను పట్టించుకోకుంటే ఎలా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఇకపై అయిన అధికార యంత్రాంగం మేల్కొని ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే, ఈ నిర్లక్ష్యం మరింత పెద్ద సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంది. నాచారం ప్రజలు ఉన్నత అధికారుల బాధ్యతారాహిత్యం పై ఇక మౌనం వహించబోమని హెచ్చరిస్తున్నారు. నాచారం సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల దందా కేవలం ఒక ప్రాంత సమస్య కాదు,ఇది మున్సిపల్ శాఖ పాలనలో ఉన్న లోపాలను బహిర్గతం చేస్తుందని ఇప్పటికైనా జోనల్ కమిషనర్, కమిషనర్ ఉన్నత అధికారులు అవినీతి అధికారులకు, సిబ్బందికి కళ్లెం వేసి చర్యలు తీసుకుంటారా.? లేక ప్రజల ఫిర్యాదులను పక్కన పడేస్తారా.? అన్నది చూడాలి.

# తస్మాత్ జాగ్రత్త,కమీషన్ దార్లు: మార్కెట్ సెక్రటరీ

## మార్కెట్ లో లైసెన్స్‌లు అమ్మితే అంబాలనే

- చట్టంలో ఉన్న లోసుగుల ఆధారంగా చేసుకుని తప్పుదారి పట్టిస్తూ వారి పై చర్యలు తప్పవని హెచ్చరించిన మార్కెట్ అధికారులు
- బోయిన్ పల్లి మార్కెట్ లో ఎన్ని లైసెన్స్ లు పరుల పాలు అయ్యాయో త్వరలో బయటపెడుతాం
- కేవలం లైసెన్స్ దారులు మాత్రమే వ్యాపారానికి అర్హులు,మిగిలిన వాళ్ల పై కేసులు తప్పవని హెచ్చరిస్తున్న అధికారులు
- అమాయకులను టార్గెట్ చేస్తూ,లక్షలు,కోట్లు వసూలు చేస్తున్న వారిని త్వరలో గుర్తిస్తాం.?
- వ్యవసాయ మార్కెటింగ్ చట్టం 1969 రూల్ ఆఫ్ 49 కింది జారీ చేసిన లైసెన్స్ లు, పక్కదారి పడుతే జైలుకే: సెక్రటరీ
- మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన లైసెన్స్ లో ఇరవై అంశాలతో పేర్కొన్న విషయాన్ని గుర్తించాలి
- బోయిన్ పల్లి మార్కెట్ లో మకాం వేసిన అస్మదీయుల పై త్వరలో పోలీసులకు ఫిర్యాదు చేస్తాం
- మరీ ముఖ్యంగా “39”లైసెన్స్ లు కఠినంగా అమలు చేసినప్పటికీ చేతులు మారుతున్నాయి,వీరిపై నిఘా తప్పదు
- లైసెన్స్ లు కొనడం నేరం, వ్యవసాయ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడి








**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో రోజుకొ కొత్త విషయం వెలుగులోకి వస్తున్నాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.మరీ ముఖ్యంగా బోయిన్ పల్లి మార్కెట్ లో పలు అంశాలపై

వ్యవసాయ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు రావడంతో రంగంలోకి దిగిన అధికారులు.విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో పలు కీలక విషయాలు బయటపడ్డాయని విశ్వసనీయ సమాచారం.? ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ అధికారులు జాగ్రత్తలు వహిస్తున్నారు. అసలు గ్రౌండ్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి”షాడో టీం” ఏర్పాటు చేసినట్లు సమాచారం ?గత ఇరవై రోజుల నుంచి గోప్యంగా ఊహకందని నిజాలు అధికారుల దృష్టికి రావడంతో వారు నివ్వెర పోయారు.దీంతో యుద్ధప్రాతిపదికన మార్కెట్ సెక్రటరీ ఈ.వేంకటేశం దశల వారీగా కమీషన్ ఏజెంట్లు నుంచి సమాచారం తీసుకుని తదుపరి చర్యలకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.లైసెన్స్ లు చేతులు మారుతే జారీ చేసిన లైసెన్స్ రద్దే:డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో వ్యవసాయ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు జారీ చేసిన లైసెన్స్ లు “94” వాటిలో ఎంతోమంది “అలాటిలు”మార్కెట్లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు.వారి స్థానంలో ఎంతమంది కొత్త వారు జత కట్టారు.పూర్తి స్థాయి సమాచారంతో ఓ జాబితాను తయారు చేసి సంబంధిత కమీషన్ ఏజెంట్ కి నోటిసులు,సంబంధం లేని వ్యక్తుల పై పోలీసులకు ఫిర్యాదు.వ్యవసాయ చట్టాన్ని విస్మరిస్తూ తప్పు దారిలో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ శిక్షర్హులే అని మార్కెట్ అధికారులు తెలిపారు. బోయిన్ పల్లి మార్కెట్ లో అన్ని వింత విశేషాలు ఎక్కువైయ్యాని వాటిని త్వరలో దశల వారీగా తొలగిస్తామని మార్కెట్ సెక్రటరీ పేర్కొన్నారు.అలాగే అభం శుభం తెలియని అమాయకులను టార్గెట్ చేస్తూ అప్పనంగా అందిన కాడికి దోచుకుంటూ అడ్డ దారిలో పత్రాలు సృష్టిస్తున్న విషయం అధికారుల దృష్టికి వచ్చిందన్నారు.మరో విషయం ఏమిటంటే వీలైనంత త్వరలో సబ్ రిజిస్ట్రేషన్ అధికారికి లేఖ రాయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. జాదూ గాళ్లు మాయలో పడి అనవసరంగా కష్టపడిన డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. ముఖ్యంగా అందరూ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఒకవేళ క్రయ విక్రయాల ప్రక్రియ ఏమైనా ఉంటే,అది మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు గానీ, కోర్టు ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది.అంతే గానీ మార్కెట్ బయట జరుగుతున్న తతంగానికి

ఏమాత్రం చట్టబద్ధత ఉండదని మార్కెట్ సెక్రటరీ ఈ.వేంకటేశం పేర్కొన్నారు.

## “39”లైసెన్స్ లు భాగవతం పై కూడా త్వరలో ఫోకస్:

బోయిన్ పల్లి మార్కెట్‌లో కొంతమంది వ్యవసాయ చట్టం పై అవగాహన లేక అడ్డదారిలో కొనుగోలు చేస్తున్న ప్రక్రియ తప్పు పట్టారు సెక్రటరీ.వాస్తవానికిట్రేడర్ లైసెన్స్ కొనుగోలు చేసే ముందు మార్కెట్ అధికారులను సంప్రదించాలని,అప్పుడే నిజాలు తెలుస్తాయి. అంతేగానీ గుడ్డిగా నమ్మవద్దు ఆపై కష్టపడిన సొమ్ము పరుల పాలు చేయ్యొద్దంటున్నారు మార్కెట్ అధికారులు.ఈ మధ్య కాలంలో “39”లైసెన్స్ లు ఎంత మంది విక్రయించారో త్వరలోనే వారిజాబితా బయటకు వస్తుంది.ఒకవేళ ఈ “సోల్ట్ ప్రొపర్టర్” లైసెన్స్ లు కొనుగోలు చేసిన ఇద్దరు పై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇప్పటికైనా కమీషన్ ఏజెంట్లు వ్యవసాయ చట్టాన్ని గౌరవిస్తూ, వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588